జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 12 ఏప్రిల్ 2026 పేజీలు : 14



2 లో..

### మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

## పలు పార్టీలు,సంఘాల ఆధ్వర్యంలో

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

సామాజిక సంస్కర్త, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషిచేసిన మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ, జయంతి వేడుకలను శనివారం మిర్యాలగూడ పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం, కుల నిర్మూలన, ప్రతి ఒక్కరికి విద్యా అవకాశాలు కుల మత వర్గ భేదం లేకుండా అందాలనే సంకల్పంతో తన భార్య సావిత్రిబాయి పూలే చదువు చెప్పించి దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యా యురాలుగా తీర్చిదిద్దిన ఘనత పూలేదని అన్నారు .

7 లో..





2 లో..

## కలెక్టర్‌తో కలిసి అక్కడ.. నాయకులతో కలిసి ఇక్కడ..!

### మహాత్మ పూలే కు నివాళులర్పించిన ఎమ్మెల్యే బి ఎల్ అర్

## పనితీరు తెలుసుకునేందుకు...! నల్గొండ డంపింగ్ యార్డ్ పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 11,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడలో ప్రధాన సమస్యలలో ఒకటిగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను త్వరగా తీర్చేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అడుగు ముందుకేశారు. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్,కమిషనర్ జి. శ్రీనివాస్,డి ఇ వెంకన్న లతో కలిసి నల్లగొండ కార్పొరేషన్ డంపింగ్ యార్డును పరిశీలించారు. మేయర్ శ్రీనివాస్ రెడ్డి వెంట రాగా యార్డు నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పరికరాల పనివిధానం, వాటి నిర్వహణకు అయ్యే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే రీతిలో త్వరలోనే మిర్యాలగూడ డంపింగ్ యార్డ్ చెత్త అంతా రీసైక్లింగ్ చేసి తొలగించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఇతర



కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



9



### తృటిలో తప్పిన ఘోర ప్రమాదం. మంత్రి కోమటిరెడ్డి తక్షణ స్పందన అధికారులతో ఫోన్లో సమీక్షించిన మంత్రి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యంపై ఆదేశం

## మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ను కలిసిన మాద నరేష్ గౌడ్

ఆత్మకూర్ ఎం మార్చ్ 11 (ప్రజా జ్యోతి)

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ను శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మకూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకుడు మాద నరేష్ గౌడ్



# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**ఆలేరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ సిద్దులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కుమార్, చందు , శ్రీకాంత్, హరీష్, శ్రీనివాస్, సత్యనారాయణ, గణేష్, ఉప్పలయ్య ,రవి ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మిషన్ ట్రాక్టర్ ఢీ కొని పాస్టర్ మృతి

**గరిడేపల్లి,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):**



గడ్డి మిషన్ ట్రాక్టర్ ఢీ కొని పాస్టర్ మృతి చెందిన సంఘటన శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండల పరిధిలోని చెన్నారిగూడెం కి చెందిన మాతంగి రాజు (48) వృత్తి రీత్యా పాస్టర్ గా పనిచేస్తూ గరిడేపల్లి మండలంలోని కీతవారి గూడెం గ్రామంలో నివాసం ఉంటున్నాడు.మృతుడు మాతంగి రాజు గరిడేపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గల సెవెంత్ డే అడ్వెంటిస్ట్ చర్చిలో ప్రార్థనలు ముగించుకొని వెంకట్రాంపురం చర్చికి బయలుదేరగా మార్గం మధ్యలో హుజూర్ నగర్ మండల పరిధిలోని అంజలిపురం గ్రామానికి చెందిన మధు తన గడ్డి మిషన్ ట్రాక్టర్ తో ఎదురుగా వస్తున్న రాజు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు అంబులెన్స్ లో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించాడు. మృతుని భార్య స్వప్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. కాగా మృతునికి భార్య,కూతురు కలరు.

# కలెక్టర్‌తో కలిసి అక్కడ.. నాయకులతో కలిసి ఇక్కడ..!






## మహాత్మ పూలే కు నివాళు లర్పించిన ఎమ్మెల్యే బి ఎల్ అర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 11,( ప్రజాజ్యోతి ):**

మహాత్మా జ్యోతిరావ్ పూలే 199 వ, జయంతి సందర్భంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత లతో కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అటుపై మిర్యాలగూడ కు చేరుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిలతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సాగర్ రోడ్ లోని పూలే విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక బీసీ భవన్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూలే జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. స్త్రీ విద్యకు మార్గదర్శకుడిగా నిలిచి తన భార్య సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి ఉపాధ్యాయురాలు చేసి మహిళా జనోద్దరణ చేసిన మహానుభావుడు పూలే అని అన్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతి అడుగులోను ఆయన స్పూర్తి కనిపిస్తుంది అన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ పేదరికాన్ని పారద్రోలి, ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు చేగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజు, మారం శ్రీనివాస్, కోలా సైదులు, మహేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆ పనుల్లో నేనెక్కడా అవినీతి చేయలేదు: సీతక్క

**ములుగు,**

మేడారం సమ్మక్క– సారక్క అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు.ఈరోజు(శనివారం) ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

### నాపై తప్పుడు ప్రచారం చేశారు..

ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు.

# నల్లగొండలో అంతరాష్ట్ర డీజిల్ దొంగల ముఠా అరెస్ట్

**నల్లగొండ,**

హైవేలపై ఆగి ఉన్న వాహనాలే లక్ష్యంగా అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతరాష్ట్ర ముఠాను నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ శనివారం మీడియా సమావేశంలో ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల పక్కన నిలిపి ఉంచిన లారీలు, ఇతర భారీ వాహనాల ట్యాంకుల నుండి డీజిల్ దొంగలిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి.ఈ క్రమంలో నిఘా పెంచిన పోలీసులు ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. అదుపులోకి తీసుకున్న నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1000 లీటర్ల డీజిల్, రెండు డీసీఎం (ఐజవీ) వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు, దొంగతనానికి వాడే ఇతర పనిముట్లు ఉన్నాయి. ఈ ముఠా సభ్యులపై గతంలోనే తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా అర్ధరాత్రి సమయాల్లో హైవేల వెంట ఆగి ఉన్న వాహనాలను గమనించి, డ్రైవర్లు నిద్రపోతున్న తరుణంలో అత్యంత వేగంగా డీజిల్ ట్యాంకుల సీల్ తొలగించి డీజిల్‌ను తమ వాహనాల్లోకి తరలించేవారు. హైవేలపై వాహనాలు నిలిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుపై పీకో టెక్నాలజీ ఆసక్తి: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,**

న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పీకో టెక్నాలజీ ఇండియా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో పీకో టెక్నాలజీ విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు(శనివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో పీకో టెక్నాలజీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.5 నుంచి 20 సంవత్సరాల అవసరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ జీసీసీల ల గమ్యస్థానమని పేర్కొన్నారు.

# అణగారిన వర్గాల విముక్తి ప్రదాత మహాత్మా పూలే

### వైభవంగా పూలే జయంతి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ నకిరేకంటి రమణ సైదులు



నాగార్జునసాగర్,ఏప్రిల్ 11ప్రజా జ్యోతి

సమాజంలో అంటరానితనం అక్షరం ఆయుధంగా కుల వివక్షపై పోరాడిన, పితామహులు మహాత్మా జ్యోతిరావు పూలే అని నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ కౌన్సిలర్ నకిరేకంటి రమణ,ఫ్లోర్ లీడర్ సైదులు అన్నారు.పూలే 199 వ జయంతి సందర్భంగా శనివారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ 8వ వార్డులో గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా నకిరేకంటి రమణ సైదులు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం,పారద్రోలడానికి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.నేటి సమాజంలో మహిళలు విద్యావంతులై అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది పూలే దంపతుల కృషి వల్లే సాధ్యమైందని కొనియాడారు.బహుజన రాజ్యాధికారం కోసం ఆయన కన్న కలలను నిజం చేయడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన గౌరవమని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ మక్సుద్, కోడా విజయ్,కోడా కోదండ,గుడిసె రాజు, శివకుమార్,మంద ప్రేమ్ కుమార్,మంద గోపి,మేస్త్రి విజయ్,ముట్టా,లోకేష్,శాంతు, లక్ష్మణ్,సంతోష్ పాల్గొన్నారు.

# ప్రజల కోసం కే యం పి హెల్పింగ్ హాండ్స్ చలివేంద్రం సర్పంచ్ ప్రశంసలు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 11, (ప్రజా జ్యోతి):

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు.కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక హైదరాబాదు రోడ్డులోని పసునూరి రంగారెడ్డి కాంప్లెక్స్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొండమల్లేపల్లి పట్టణం చౌరస్తాగా ఉండటంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు, ప్రయాణికులు, డ్రైవర్లు, వ్యాపారులు తరచుగా రాకపోకలు సాగిస్తారని తెలిపారు. ఇలాంటి రద్దీ ప్రాంతంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేసి వేల మందికి మజ్జిగ అందించడం గొప్ప సేవ అని కొనియాడారు.సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ... దాతల సహకారంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. సహకరించిన ప్రతి దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య, ఏరుకొండ రాము, కూన బానుచందర్, ఉప్పలపల్లి జితేందర్ యాదవ్, ముచ్చర్ల కర్ణాకర్, ఊరే నరేష్, అందుగుల వెంకటేష్, పి.సైదులు, దండు రవికుమార్, బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్ యాదవ్, పిల్లి కృష్ణ యాదవ్, సదానంద్, విప్పలపల్లి నరేష్, సురేందర్ రెడ్డి, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, అలంపల్లి విజయ్, అందుగుల పరమేష్, వష్కుల యాదయ్య, కాశయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా పూలే జయంతి వేడుకలు

## అణగారిన వర్గాల విముక్తికి పూలే కృషి అపారం

## – కౌన్సిలర్ మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లస్వామి



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):

అణగారిన వర్గాల విముక్తి కోసం కుల వివక్షపై అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కౌన్సిలర్ మంజుల లింగస్వామి, కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి పేర్కొన్నారు. పూలే 200వ జయంతి సందర్భంగా శనివారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తాపూర్ లో మహనీయుల జయంతి ఉత్సాహల కమిటీ చైర్మన్ కొండమడుగు మల్లేశం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, పూలే విగ్రహాన్నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడం పూలే దంపతుల కృషి ఫలితమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, కమిటీ చైర్మన్ కొండమడుగు మల్లేశం, కొండమడుగు మైసయ్య, రాజు, రామేశ్వర్, సన్న నర్సింహ యాదవ్, ఇట్టామోని నరేందర్, రోషన్, పోతగాళ్ల నర్సింహ, రాంరెడ్డి, ఇట్టామోని మహేష్, కుక్కలి జగన్, కొండమడుగు రాజు, భాస్కర్, యువకులు నరేష్, తరుణ్, శ్రీకాంత్, కిషన్, ప్రసాద్, భాను, పవన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముప్పేట దాడికి గురైతున్న రైతన్న...!

## ఉత్పత్తి చేసే రైతన్న ఉపవాసాల పాలుఅవుతున్న దైన్యం

## – ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం లో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ, ఏప్రిల్ 11,( ప్రజాజ్యోతి ):

దేశప్రజలకు అన్నం పెట్టే రైతన్న జీవితంపై పాలకుల విధానాల కారణంగా ముప్పెట దాడి జరుగుతుందని, ఆరుగాళం కష్టించి పనిచేసిన రైతన్న ఉపవాసాల పాలవుతున్న దైన్యం దేశంలో ఉందని రైతు సంఘం జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించి 90 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆ సంఘం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసినపంటలపై పెట్టుబడి, గిట్టుబాటు ధరలు,బ్యాంకు రుణాలు నేటికీ అమలు కాలేదు అన్నారు.పాలకులు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన దేశవ్యాప్తంగాఅనేకమంది ఆత్మహత్య చేసుకున్నా రని రాష్ట్రంలో నాలుగు లక్షల మంది ఆత్మహత్య చేసుకోవడంజరిగిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు చేస్తున్న వినతులను పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు తలోగ్గుతున్నా రన్నారు. పరిశ్రమ అధిపతులు వారు ఉత్పత్తి చేసిన వస్తువులకు ధరను నిర్ణయించే అధికారం ఉంది,కానీ రైతు పండించిన పంటకు మాత్రం పాలకులు ధర నిర్ణయించడం జరుగుతుందన్నారు. 1936లో ఉత్తరప్రదేశ్, లక్నో వీధుల్లో చిన్న మొలకగా ప్రారంభమైన ఈ అఖిల భారత కిసాన్ సభ నేడు కోట్లాది మంది రైతుల గొంతుకగా మారి మహావృక్షంలా విస్తరించిందన్నారు . కిసాన్ సభ కేవలం ఒక సంఘం కాదని . అది శతాబ్దాల అణచివేతకు వ్యతిరేకంగా వచ్చిన ఒక విస్ఫోటనమన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం (1946–1951) ఇది ప్రపంచ రైతాంగ ఉద్యమాల్లోనే ఒక అద్భుతమన్నారు . నిజాం నవాబు, అతని సాయుధ బలగాలైన రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతుల వీరోచితపోరాటమని గుర్తు చేశారు.తొంభైఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ కిసాన్ సభ ప్రయాణం నేటికీ పదును తగ్గకుండా సాగుతోందని నాడు బ్రిటిష్ వారితో, నేడు కార్పొరేట్ శక్తులతో పోరాడుతూ 'అన్నదాత' ఆత్మగౌరవాన్ని కాపాడుతోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపించిన ఏకైక సంస్థ అఖిల భారత కిసాన్ సభ అన్నారు. రాబోయే కాలంలో కూడా పీడిత రైతాంగం వైపు నిలబడి, సామాజిక న్యాయం కోసం పోరాడట మే తక్షణ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు మల్లేష్,గౌతమ్ రెడ్డి, పరశురాములు, వెంకటయ్య,దేవయ్య, సత్యనారాయణ రావు, ఏసుబాబు,లక్ష్మీనారాయణ,వెంకటేశ్వర్లు, మంగారెడ్డి, గోవిందరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# మహనీయుల సేవలు మరువలేనివి

## మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.

**నడిగూడెం ,ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి:**



మహనీయుల సేవలు మరువలేనివాని అని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ సుధీర్ అన్నారు శనివారం మండల కేంద్రంలో చేయూత ఫౌండేషన్ ఉ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే గారి 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు అని అదేవిధంగా 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన వారు ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అని వారు కొనియాడారు.మహనీయుల సేవలు మరువలేనివని ప్రతి ఒక్కరు వారి త్యాగాలను గుర్తించుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేకల వీరబాబు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ నడిగూడెం గ్రామ ఉపసర్పంచ్ ఏలుగరి నాగరాజు మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ బోనగిరి ఉపేందర్ ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు కత్తి వెంకటేశ్వర్లు కన్నెబోయిన వెంకటేశ్వర్లు మాతంగి ఏసుబాబు కాసాని శివకృష్ణ పాతకోట్ల శ్రీను దున్న ప్రదీప్ దున్న రాజు రాజుల గురు స్వామి మేకల వీరేష్ పల్లపు శ్రీను కుంభజడ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి



మిర్యాలగూడ, ఏప్రిల్ 11,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడమండలంలోని తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఎదురుగట్ల శంకరమ్మ (35) శనివారం విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన జరిగింది. మృతురాలి భర్త ఎదురుగట్ల మల్సూర్ తెలిపిన వివరాలకు మేరకు తమ సొంత వ్యవసాయ భూమిలో శనివారం మిషన్ తో వరికోత కోయిస్తుండగా, విద్యుత్ స్తంభం నుండి మోటారుకు అనుసంధానం గా ఉన్న సర్వీస్ వైర్ అడ్డుగా ఉండటంతో శంకరమ్మ కర్రతో పైకి లేపి పట్టుకొనగా ప్రమాదవశాత్తు సర్వీస్ వైర్ జారి పడటంతో విద్యుత్ షాక్ కు గురైందన్నారు. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిపాడు.మృతురాలికి 11ఏళ్ల కుమారుడు చరణ్ ఉన్నాడు.ఈ సంఘటనపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# వర్టికల్ సోకు పిట్ పనులు ప్రారంభం

## గ్రామ సర్పంచ్ మొగలగాని నరసయ్య

**ఆలేరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శార్వనాపురం గ్రామంలో ఎస్బిఎం నిధులనుండి 65 వేల రూపాయలు ఎఫ్ ఎఫ్ సి నిధుల నుండి 27 వేల రూపాయలు మొత్తం 92 వేల రూపాయలతో వర్టికల్ సోకు పిట్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మొగలగాని నరసయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పనులు త్వరగా పూర్తిచేయాలని వారూ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీహరి, సత్త రాజయ్య, సురేష్, స్వామి, బిక్షపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేలూ.! కొనుగోలు కేంద్రాలను సందర్శించండి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి):**

ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాల్లో కొనుగోలు కేంద్రాలను సందర్శించి ప్రత్యక్షంగా రైతులు పడుతున్న అగచాట్లను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. పేపర్లలోనే తప్ప వాస్తవంగా రాష్ట్రంలో ఎక్కడా కొనుగోలు కేంద్రాలు పూర్తిగా ప్రారంభం కాలేదని, అక్కడక్కడ కొబ్బరికాయలు కొట్టిన కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ళు మొదలు పెట్టిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఎమ్మెల్యేలు రైతాంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసి, కమిషన్లు వచ్చే కాంట్రాక్టు పనుల మీదనే శ్రద్ధ పెట్టి సంపాదన కోసం పరుగులు తీస్తున్నారని విమర్శించారు. రైతాంగం ఓప్రక్క అకాల వర్షాల భయంతో, మరోప్రక్క మిల్లర్ల, కమిషన్ ఏజెంట్ల దోపిడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నా ఎమ్మెల్యేలు తొంగికూడా చూడటం లేదని మండి పడ్డారు. కనీసం రాబోయే నెల రోజులైనా హైదరాబాద్ ను వదిలి పెట్టి ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాల్లోనే ఉండి ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలను, మిల్లులను సందర్శించాలని డిమాండ్ చేసారు. రైతాంగం చేసే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు.





# మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

**ఆలేరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జాంబవ హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, బైరపాక స్వామి, యువకవి, రచయిత బైరపాక స్వామి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి పూలే గొప్ప సామాజిక రుగ్మతలను తొలగించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. మహిళల చదువు కొరకు పాటుపడుతూ అగ్రవర్ణాల పెద్దలకు ఆనాడు ఆయన తన ధిక్కార స్వరాని వినిపించి పోరాటం చేశారని తెలిపారు. భవిష్యత్తులో బహుజనులు తమ హక్కులను కాపాడుకొని రాజ్యాధికారం వైపు సాగాలని చెప్పారు. కార్యక్రమంలో జాంబవ హక్కుల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి ఏలూరి ప్రవీణ్ జాంబవ్, సభ్యులు బైరపాక యాదగిరి జాంబవ్, చాడ నరసింహులు, కందుల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు

**నార్కట్ పల్లి, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి ):**

నార్కట్ పల్లి బస్టాండ్ ఆవరణ లో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ అయితరాజు యాదయ్య,



దుడిమెట్ల సత్తయ్య,చిరుమర్తి యాదయ్య,బోయపల్లి శ్రీను, కమ్మంపాటి రాములు అందోజు మహేందర్, చెన్నారావు సత్తయ్య బిముదు వెంకన్న, మేడబోయిన శ్రీను,చింతపల్లి బయ్యన్న, కొప్పు శ్రవణ్ అమనగంటి ఐలయ్య, చింత సైదులు చిరుమర్తి సైదులు,బోడ యల్లయ్య, అదిమల్ల నర్సింహా, మాదాసు నరేష్ మాదాసు నర్సింహా,అల్లే పరమేష్,కొప్పు నర్సింహా, బుర్రి ఎల్లేష్,మంద గిరి వడ్డేపల్లినాగరాజు,చింత లక్ష్మణ్ బందెల బిక్షం,సురేందర్ పాల్గొన్నారు.

# టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన శ్రీనివాస్ రెడ్డి



**ఆలేరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపనీ శ్రీనివాస్ రెడ్డి శనివారం టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పట్టణ అభివృద్ధి గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ సాగర్ రెడ్డి, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోద్ కుమార్ మైనార్టీ ప్రెసిడెంట్ హతార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు



**మల్లేపల్లి,ఏప్రిల్ 11, (ప్రజా జ్యోతి):**

మల్లేపల్లి మండల కేంద్రంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ అసోసియేషన్‌ను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో మండలంలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానులు పాల్గొని సంఘానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కోర్ర గోరియా నాయక్, ఉపాధ్యక్షుడిగా ఎలిమినేటి నరేష్, కార్యదర్శిగా అరవింద్ కుమార్ ఎన్నికయ్యారు. వ్యాపారుల ఐక్యతతో ఈ కమిటీ ఏర్పడడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘాన్ని బలోపేతం చేసి, ఫాస్ట్ ఫుడ్ వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రతన్, పంగ మల్లేష్, ఎలిమినేటి శంకర్, రమావత్ మాతృ తదితరులు పాల్గొన్నారు.

# పైలా వాసుదేవరావుకి ఘన నివాళులు

ఆలేరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కామ్రేడు పైల వాసుదేవరావు 16వ వర్ధంతి పార్టీ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి రాములు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి చంద్రయ్య హాజరై వాసుదేవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, వరలక్ష్మి, రవి, రాజయ్య, మల్లయ్య ,నాగరాజు, సరిత ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




# యువత రాజకీయాల్లోకి రావాలి

## – హైకోర్టు న్యాయవాది డా. నలమాస కృష్ణ
## – ఈటూరు సర్పంచ్ వంగూరి దామోదర్‌కు ఘన సన్మానం




**నాగారం ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి.**

ప్రస్తుత రాజకీయాలు కుళ్లు, కుట్రలతో కలుషితమవుతున్న నేపథ్యంలో యువత ముందుకు వచ్చి రాజకీయాల్లో కొత్త మార్పులు తీసుకురావాలని హైకోర్టు న్యాయవాది డా. నలమాస కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఈటూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఇటీవల ఎన్నికైన యువ సర్పంచ్ వంగూరి దామోదర్‌ను కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డా. నలమాస కృష్ణ మాట్లాడుతూ సంప్రదాయ రాజకీయాలకు ముగింపు పలికి, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసే యువ నాయకత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు. ఈటూరు గ్రామ ప్రజలు చైతన్యంతో దామోదర్ వంటి యువకున్ని ఎన్నుకోవడం వారి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమిష్టి నిర్ణయాలతో గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాలని సూచించారు. సర్పంచ్ వంగూరి దామోదర్ మాట్లాడుతూ తనకు సన్మానం చేసిన డా. నలమాస కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రమేష్, సందీప్, పేరాల గోపి, సంధ్య, రవళి, చందు తదితరులు, అలాగే గ్రామ యువకులు రాజు, దిలీప్, పరుశరాములు పాల్గొన్నారు.

# పసునూరు తెలంగాణ మోడల్ స్కూల్లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




## – సమానత్వం, విద్యా విస్తరణకు పూలే చేసిన సేవలు ఆదర్శం
## – ప్రిన్సిపల్ డా. బల్గూరి చంద్రబాబు

**నాగారం ఏప్రిల్ 11ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి, విద్యా విస్తరణకు మరియు మహిళల అభ్యున్నతికి చేసిన సేవలు అపారమని తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పూలే జీవిత విశేషాలను వివరించి, విద్య ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు కూడా పూలే ఆశయాలపై ప్రసంగాలు చేసి, ఆయన మార్గంలో నడవాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు బాలరాజు, విజయలక్ష్మి, లింగరాజు, రవి, సోమసుందర్, కృష్ణ, సాధన, రాధా, హసీనా, నాగరాజు, వీరన్న, అశోక్, పి.డి. మహేష్, కలింగయ్య, మహేష్, నరేష్, వెంకన్న, శ్రావణ్, లింగయ్య, వెంకటరమణ, తిరుమల, సాయిరాం తదితరులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతి రావు పులే స్ఫూర్తితో ఉపాధి రక్షణకై ఉద్యమాలు- కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



నిడమానూరు,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):రైతు కూలీల హక్కుల కోసం శ్రమతోపేడికి గురవుతున్న పేదలను సంఘటిత పరిచేందుకు 1873లోనే సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను జ్యోతి రావు పూలే స్థాపించాడని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలియజేశారు . శనివారం నిడమనూరు మండలంలోని వెంకటాపురం నిడమనూరు మండల కేంద్రాల్లో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలను ఉపాధి పనుల వద్ద కూలీలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ అణగారిన వర్గాలు శ్రమ దోపిడీకి గురవుతున్న నేపథ్యంలో వారికి చదువు నేర్పడంతో పాటు శ్రమకు తగిన వేతనాల కోసం ఉద్యమాలు నిర్వహించాడని ఆయన స్ఫూర్తితో కార్మికులంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు

అసైన్మెంట్ భూములపై భూ కమిషన్ ఏర్పాటు చేయాలని దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పంచిన భూములు కబ్జా కాకుండా చట్టాలు ఉన్నప్పటికీ, అమలు పూర్తిగా విఫల మైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 55 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేసినట్లు ప్రకటించినా, అందులో భారీగ అన్యాక్రాంతం అయిందని తెలియజేశారు. 1/77 చట్టం ఉన్నప్పటికీ కబ్జాలు విస్తృతంగా జరిగాయి. అత్యధిక భూములు ధనవంతులు, రియల్ ఎస్టేట్ వర్గాల చేతుల్లో ఉన్నాయి. వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేవు. ప్రభుత్వాలే ఇప్పుడు చట్టాలను సవరించి,"ప్రస్తుతం ఉన్నవారికే హక్కులు"అంటూ పేదల భూములను ధనవంతులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని

అసైన్మెంట్ భూములపై భూ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరపాలి. అన్యాక్రాంత భూములను స్వాధీనం చేసుకుని లబ్ధిదారులకే ఇవ్వాలని . గ్రామసభల్లో భూముల వివరాలను బహిరంగంగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు . కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ ఉపాధి హామీపై దాడినీ మానుకొని ఉపాధి కూలీల రెండు నెలల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని దేశంలో 15 కోట్లకు పైగా కార్మికులు ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని గత 3-- చేయడమే తప్ప మరొకటి కాదని ఇది ఉపాధి హామీ కాదు

# పూలే ఆశయాలతోనే సామాజిక మార్పు సాధ్యం

## మహిళా విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయులు

## పూలేవిద్యార్థులు పూలేను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## నాగార్జునసాగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్

## బీసీ గురుకులంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 11ప్రజా జ్యోతి**

సమాజంలో అజ్ఞానాన్ని అంటరానితనాన్ని పారద్రోలడానికి అక్షరాన్ని ఆయుధంగా మలుచుకున్న గొప్ప యోధుడు మహాత్మా జ్యోతిబాపూలే అని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ అన్నారు.శనివారం నాగార్జున సాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన పూలే 199వ జయంతి వేడుకల్లో ప్రిన్సిపల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఏటిపి సంతోష్,సరిత ఉపాధ్యాయ బృందంతో పూలే చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు,అనంతరం ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడారు.చదువుకు దూరమైన వర్గాలకు విద్యా హక్కును కల్పించడం కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు.నాడు పూలే అందించిన విజ్ఞానం వలనే నేడు మనమందరం గౌరవప్రదమైన స్థితిలో ఉన్నాం.విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం




కాకుండా,పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సహృదయం కలిగిన వ్యక్తులుగా ఎదగాలి అని పిలుపునిచ్చారు మహిళలు చదువుకుంటేనే కుటుంబం సమాజం బాగుపడు తుందని నమ్మిన పూలే,తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని రవికుమార్ గుర్తు చేశారు.ప్రతి విద్యార్థి పూలే ఆశయాలను తమ గుండెల్లో నింపుకుని,ఉన్నత శిఖరాలను అధిరోహిం చడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా ఒక విద్యార్థి ప్రదర్శించిన ప్రతిభ నిలిచింది.జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని, విద్యార్థి బ్లాక్ బోర్డుపై పూలే చిత్రపటాన్ని ఎంతో అద్భుతంగా చిత్రీకరించారు.విద్యార్థి గీసిన ఈ రేఖాచిత్రం అందరినీ అబ్బుర పరిచింది.ప్రిన్సిపల్ రవికుమార్ ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏటిపి సంతోష్,సరిత మరియు ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది,డిప్యూటీ వార్డెన్ బాలకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఆలేరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు విద్యా ద్వారానే అభివృద్ధి జరుగుతుందని భావించి దేశంలో పాఠశాలలో ప్రారంభించిన మహనీయుడని కొనియాడారు. మహిళలకు విద్య అందించాలని తన ఇల్లునే పాఠశాలగా మార్చి మహిళలకు తన భార్య ద్వారా విద్యను అందించడానికి కొనియాడారు. కులాంతరం ఉండకూడదని సత్యశోధకు సమాధి స్థాపించి బడుగు బలహీన వర్గాలకు బాసటగా



నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గడ్డం నాగరాజు, బల్లెపు సంపత్ కుమార్, కొంగరి వెంకటేశు, బంగారయ్య, గ్రామ సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి అంజయ్య, వార్డు మెంబర్ మల్లయ్య, తే రాల శంకర్, చాడ రాజు, ఎదునూరి భాస్కర్, మామిడాల భానుచందర్, కిరణ్, ఆరె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలకు శ్రీకారం -- రైతులకు నేరుగా లాభం: ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూర్ ఎం మార్చ్ 11 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు మండల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు రాయిపల్లి, తిమ్మాపురం, సిద్ధాపురం, పల్లెర్ల, లింగరాజుపల్లి గ్రామాల్లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నేరుగా ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు. ఇలా చేస్తే రైతులకు సరైన ధర లభించి అధిక ఆదాయం పొందగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఓ మురళి మనోహర్, డీఎస్ఓ జారాణి, పిఎసిఎస్ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ నరసయ్య, మార్కెట్ చైర్మన్ విమల, మార్కెట్ డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

పండించిన ప్రతి వడ్ల గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి ధాన్యమును కొనుగోలు చేయొద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల వద్ద వరి ధాన్యం అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసరమట్ల జయమ్మ మదర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గంగపురం మల్లేష్, ఆలేరు మాజీ ఎంపీపీ అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ఆలేరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను క్లబ్ అధ్యక్షులు నాగయ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు రాములు, మంగ నరసింహులు, యాదయ్య, నరేంద్ర స్వామి, సైదులు, పరమేశ్వర్ ,సైదులు, శంకర్ రెడ్డి , వెంకటేష్, సూర్య కుమార్, చంద్రకుమార్ ,రాహుల్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పూలేకు ఘనంగా జయంతి

ఆత్మకూర్ ఎం మార్చ్ 11(ప్రజా జ్యోతి)
ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి సమానత్వ సమాజానికి పునాదులు వేసిన మహనీయుడు పూలే అని అన్నారు. మహిళా విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**నార్కట్ పల్లి, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి ):**

ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వరం లాంటిదని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం కొండపాక నీ గూడెం గ్రామానికి చెందిన మామిడి జలంధర్ రెడ్డికి 28,000 చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నాగేశ్వరరావు, తిరుగుడు నాగేష్ యాదవ్, బై రోజు నరసింహ చారి, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తిరుగుడు రవి, మామిడి భరత్ రెడ్డి, శశి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే ప్రిన్సిపల్ శేషు

**ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఘనంగా జయంతి వేడుకలు**

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి**

అక్షరం ఆయుధం కావాలి అజ్ఞానం అంతం కావాలి అన్న మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని వేమూరి అభిరామేశ్వర ప్రభుత్వ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపల్ శేషు అన్నారు.మంగళవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో పాఠశాల ఆవరణలో పూలే జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శేషు,బీసీ సంఘం నాయకులు, రాందాసు,ఉపాధ్యాయులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,కుల వివక్షకు వ్యతిరేకంగా,సమాజ స్థాపన కోసం పూలే పడిన తపనను ఈ



సందర్భంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు విద్య అందని ఆ రోజుల్లోనే,విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయులు పూలే అని ప్రిన్సిపల్ కొనియాడారు. సమాజంలో మార్పు రావాలంటే తరగతి గది నుండే మొదలవ్వాలి.పూలే ఆశించిన విద్యావంతులైన భారతావనిని నిర్మించడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి. కేవలం ఉత్సవంగానే కాకుండా,పూలే జీవిత చరిత్రపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు, అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడు సావిత్రిబాయి పూలేతో కలిసి ఆయన చేసిన పోరాటాలు మహిళా విద్యకు పునాది రాళ్లు అని వివరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రాందాస్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



# పలు పార్టీలు,సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు









**మిర్యాలగూడ, ఏప్రిల్ 11,( ప్రజాజ్యోతి ):**

సామాజిక సంస్కర్త, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషిచేసిన మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ, జయంతి వేడుకలను శనివారం మిర్యాలగూడ పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం, కుల నిర్మూలన, ప్రతి ఒక్కరికి విద్యా అవకాశాలు కుల మత వర్గ భేదం లేకుండా అందాలనే సంకల్పంతో తన భార్య సావిత్రిబాయి పూలే చదువు చెప్పించి దేశంలోనే మొట్టమొదటి



ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత పూలేదని అన్నారు . మహాత్మ పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి, సత్య ప్రకాష్ నాయుడు, బంటు సైదులు, వెంకన్న ఏడుకొండలు శ్రీనివాస్ రాజు, హాజీ, లలిత, సంధ్య,లక్ష్మమ్మ, పావని హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో :- మహాత్మ పూలే జయంతి వేడుకలను పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో :- తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు గౌడ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గంధం శ్రీనివాస్, బాలాజీ గోస్వామి, మల్లేష్, సుభాషిని, శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో :- మిర్యాలగూడ బిజెపి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకిసాన్ మోర్చా కోశాధికారి కన్మంత రెడ్డి అశోక్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తం, రాష్ట్ర ధార్మిక సెల్ కో కన్వీనర్ చిలుకూరి శ్యామ్, కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజు, శంకర్, నవీన్ విజయ్, శివ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో :-

మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సామాజికవేత్త డాక్టర్ జె రాజు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకుడు పరుశురాం, రామలింగం, గువ్వల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# రైతులు సమస్యలపై సంఘటితంగా పోరాడాలి

## రైతులందరికీ రుణమాఫీ చేయాలి

## పంటలకు మద్దతు ధర ప్రకటించాలి

## అఖిలభారత రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ పిలుపు



**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 11, ( ప్రజాజ్యోతి ) : రైతు సమస్యలపై సంఘటితంగా పోరాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం రైతు సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లభించడం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు సరియైన ధరలు వచ్చినప్పుడే పంటలు లాభదాయకంగా మారుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీని రైతులందరికీ పూర్తి చేయలేదని గుర్తు చేశారు. ఇంకా అనేక మంది రైతులకు రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. వెంటనే రైతులందరికీ రుణమాఫీ ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి పంటల సాగుకు ఉపయోగంగా మార్చాలని సూచించారు. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి గిట్టుబాటు కలిగేలా వ్యవసాయ రంగం మారాలని అందుకు రైతులంతా సంఘటితంగా పోరాడాలని కోరారు. మండల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పల్లె మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సంధ్య, రైతు సంఘం జిల్లా రంగారెడ్డి జిల్లా నాయకుడు తోకల రామ్ రెడ్డి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు కలకొండ సంజీవ,చిలువేరు అంజయ్య, మహమ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, నాయకులు ఈద మల్లయ్య, చిలివేరి సంజీవ, గొల్లూరి సత్యనారాయణ, పందుల యాదగిరి, సూరపల్లి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):**

ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) 9వ జిల్లా మహాసభల కరపత్రాన్ని భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా కోశాధికారి పగడాల శివ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల హామీలైన ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రుణాల అమలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీ పోస్టులను గుర్తించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని యువత, నిరుద్యోగులు మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, మండల నాయకులు గోరుగంటి ముత్యాలు, పోతగల నరసింహ, ఆకుల కృష్ణ, పెద్దల మల్లేశం, కొత్త బాబు పాల్గొన్నారు.

# మహాత్మా పూలే చూపిన మార్గం అనుసరణీయం

## - ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 11,( ప్రజాజ్యోతి ):**

సమానత్వం, మహిళా జనోద్దరణ కోసం అహర్నిశలు కృషిచేసిన మహత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గం అనుసరణీయమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. పూలే 199వ, జయంతిని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి,



ఉబ్బుపల్లి కాశయ్య, ముండ్లగిరి కాంతయ్య, బొప్పని నాగేష్, దైద సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భగవద్గీత పఠనం లో స్వర్ణ పతకం

**కోదాడ టౌన్,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**

మైసూర్దత్తపీఠంఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన భగవద్గీత పోటీల్లో పట్టణానికి చెందిన గుండా కల్పన స్వర్ణ పతకం సాధించి అరుదైన ఘనత సాధించారు. పవిత్ర భగవద్గీతలోని మొత్తం 700 శ్లోకాలను అనర్గళంగా కంఠస్థం చేసి తన ప్రతిభను చాటుకున్న కల్పన, మే 10వ తేదీన మైసూర్ దత్తపీఠంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో పరమపూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ చేతుల మీదుగా ఈ బంగారు పతకాన్ని అందుకోనున్నారు. ఒక గృహిణిగా ఉంటూ ఆన్‌లైన్ ద్వారా ఈ పరీక్షలో పాల్గొని ఆధ్యాత్మిక రంగంలో ఆమె కనబరిచిన ప్రతిభను పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలలో తను చురుకుగా ఉంటూ సమాజంలో ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేందుకు చేయాలన్నారు.



# ఈ-కేవైసీతో ఉపాధి కార్మికులకు ఇబ్బందులు - - రద్దు చేయాలి: బొల్లు యాదగిరి డిమాండ్

**ఆత్మకూరు, ఎం ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):**

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ, పనికి దూరం చేస్తున్న ఈ-కేవైసీ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామంలో నిర్వహించిన సంఘ సభ్యత్వ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలు తీసుకోవడం దారుణమనివిమర్శించారుఎర్రటి ఎండలో పనిచేస్తున్న కార్మికులకు రోజుకు రూ.200--250 మాత్రమే అందుతుండటంతో కుటుంబ పోషణ కష్టమవుతోందని అన్నారు. పని ప్రదేశాల్లో తాగునీరు, మెడికల్ కిట్, నీడ వంటి మౌలిక సదుపాయాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు రోజుకు కనీసం రూ.800 కూలీ ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పేదలకు ప్రభుత్వ భూములపై పట్టాలు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా నాయకులు వేముల బిక్షం, మండల కన్వీనర్ యాదయ్య, గ్రామ నాయకులు మల్లయ్య, వెంకటేశ్వర్ రావు, గీత, నర్సింహా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ హైవేపై బస్సు ప్రమాదం



## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం.

### మంత్రి కోమటిరెడ్డి తక్షణ స్పందన

### అధికారులతో ఫోన్లో సమీక్షించిన మంత్రి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యంపై ఆదేశం

### హైదరాబాద్ - ఏలూరు ప్రైవేట్ బస్సు లారీ డీ;

### 46 మంది ప్రయాణికులు సురక్షితం



**కోదాడ రూరల్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి  అత్యంత వేగంగా స్పందించారు. హైదరాబాద్ నుండి ఏలూరుకు వెళ్తున్న ప్రైవేట్ బస్సు లారీ ఢీకొన్న వార్త తెలిసిన వెంటనే మంత్రి అప్రమత్తమై, స్థానిక పోలీసు మరియు రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.?హైదరాబాద్ నుండి ఏలూరుకు ప్రైవేట్ బస్సు సుమారు 46 మంది ప్రయాణికులతో బయలుదేరింది. కోదాడ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా వేగంగా వచ్చిన బస్సు లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ధాటికి బస్సులో నిద్రిస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా హాహాకారాలు చేశారు. బస్సు ముందు భాగం దెబ్బతిన్నప్పటికీ, డ్రైవర్ అప్రమత్తత వల్ల బస్సు బోల్తా పడకుండా ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**16 మందికి గాయాలు - చికిత్సకు ఆదేశం**

ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ప్రయాణికులలో 16 మందికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంటనే జిల్లా కలెక్టర్ మరియు పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. గాయపడిన వారిని వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వారికి అవసరమైన అత్యుత్తమ వైద్య చికిత్సను అందించాలని ఆదేశించారు. చికిత్స పొందుతున్న బాధితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అవసరమైతే ఉన్నత చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలించాలని సూచించారు.?రహదారి భద్రతపై మంత్రి కఠినంగా స్పందించారు. అతివేగం లేదా అజాగ్రత్త వల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటే, దానికి కారకులైన వారిని వదిలిపెట్టవద్దని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. "ప్రయాణికుల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు" అని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు.

**సహాయక చర్యల్లో అధికారులు**

మంత్రి ఆదేశాల మేరకు స్థానిక అధికారులు ఆసుపత్రి వద్ద ఉండి చికిత్సను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు.

# డెత్ సర్టిఫికెట్ అడిగితే కార్యదర్శి దూషణలు

### ప్రజలపై  నోరు పారేసుకున్న కార్యదర్శి పై ఎంపీడీవో కు ఫిర్యాదు

### బదులుగా మరుసటి రోజు పోలీసులకు ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 11, ( ప్రజాజ్యోతి ): డెత్ సర్టిఫికెట్ కావాలని అడగడానికి వెళ్లిన గ్రామస్తులపై పంచాయతీ కార్యదర్శి దుర్భాషలాడడంతో ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన ఘటన సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామంలో జరిగింది. డెత్ సర్టిఫికెట్ పై స్పష్టత ఇవ్వాల్సిన కార్యదర్శి తనపై ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తారా అని మరుసటి రోజు తనను దూషించారని ఏకంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గుడిమల్కాపురం గ్రామంలో మారగోని బక్కమ్మ సంవత్సరం క్రితం చనిపోయింది. ఈ విషయంలో ఏప్రిల్ 7న కుటుంబ సభ్యులు డెత్ సర్టిఫికెట్ కోసం గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి కార్యదర్శిని అడిగారు. స్పష్టంగా వివరాలు చెప్పాల్సిన కార్యదర్శి ఎన్ని రోజులు ఎక్కడికి పోయారు అంటూ డబ్బులు అడిగే ప్రయత్నం  చేస్తూనే దూషించాడని బాధితులు ఆరోపించారు. మహిళలు అని చూడకుండా తమపై దూషించాడని ఎంపీడీవో ఒక ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకున్న కార్యదర్శి మరుసటి రోజు పోలీస్ స్టేషన్ కి వెళ్లి తనపై దూషించారని ఫిర్యాదు చేశాడు. డెత్ సర్టిఫికెట్ అడిగితే కార్యదర్శి దూషించడమే కాకుండా తమపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఏంటని బాధితులు వాపోయారు.

**కార్యదర్శి పై విచారణ చేస్తున్నాం ఎంపీడీవో**

గుడిమల్కాపురం పంచాయతీ కార్యదర్శి బ్రహ్మాచారి పై వచ్చిన ఫిర్యాదు ల ఆధారంగా అతనిపై విచారణ చేపట్టినట్లుగా ఎంపీడీవో మన్మధ కుమార్ వివరించారు. తన పరిధిలో ఉంటే ఇవ్వాలి లేదంటే ఆర్డీవో దగ్గర డెత్ సర్టిఫికెట్ పట్టించుకోవాలని కార్యదర్శి సూచిస్తే సరిపోతుందని ఎంపీడీవో వివరించారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నాంపల్లి, ఏప్రిల్,11(ప్రజా జ్యోతి);బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని



అంబేద్కర్ చౌరస్తా వద్ద మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆయన సేవలను స్మరించుకుంటూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు,ప్రజా సంఘాలు, దళిత సంఘాలు మాట్లాడుతూ సమాజమే ముఖ్యమని సమాజం కోసం కృషి చేసిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. స్త్రీల విముక్తి కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడిన పూలే అన్నారు. భారతదేశాన్ని సర్వోత్తంగా అభివృద్ధి చేయడానికి మన ప్రజల సంఖ్యలను సేదించడానికి అవిశ్వాసంగా పోరాడిన మహోన్నత విప్లవ శక్తి పూలే అని తెలిపారు. ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంఘసంస్కర్త, యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళ సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, త్రివేణి సంగమం సొసైటీ చైర్మన్ ఈద శేఖర్, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు బుషిపాక నరసింహ, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత,ఉద్యోగస్తులు కోరే అశోక్, గణపతి, అడ్వకేట్ కోరే కిషన్ ,యాదగిరి, మహేష్, ఆశ వర్కర్ నాయకులు కోరే లలిత, వెంకటయ్య, ముత్తి రాములు, దేవయ్య పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకపోతే పెట్రోల్ కట్!

**- ప్రాణ రక్షణే ధ్యేయంగా పోలీసుల నయా రూల్**

**- నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు: డీఎస్పీ మధుసూదన్ రెడ్డి**

చౌటుప్పల్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు చౌటుప్పల్ పోలీసులు సరికొత్త చర్యలు చేపట్టారు. వాహనదారుల ప్రాణ రక్షణ లక్ష్యంగా కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. శనివారం చౌటుప్పల్ డీఎస్పీ కార్యాలయంలో మండల పరిధిలోని పెట్రోల్ బంక్ యజమానులతో డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. 'సురక్షితంగా చేరండి -- సజీవంగా ఉండండి' కార్యక్రమంలో భాగంగా పలు ఆదేశాలు జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుంటే పెట్రోల్ ఇవ్వవద్దని స్పష్టం చేశారు. అలాగే కారులో సీట్ బెల్ట్ లేకుంటే డీజిల్, పెట్రోల్ విక్రయించకూడదని సూచించారు. నిబంధనలు పాటించని వారికి ఇంధనం ఇవ్వొద్దని తేల్చి చెప్పారు. బాటిళ్లు, క్యాన్లలో ఇంధనం విక్రయించడంపై నిషేధం విధించారు. కేవలం వాహనాల ట్యాంకుల్లోనే నింపాలని, ఉల్లంఘిస్తే బంక్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పెట్రోల్ బంక్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, బంక్ పరిసరాలతో పాటు ప్రధాన రహదారిని కూడా కవర్ చేయాలని ఆదేశించారు. నిరంతరం రికార్డింగ్ ఉండేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు కనకటి యాదగిరి, కె. ఉపేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు మండలంలోని పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.



# అన్నదాత ఆగ్రహం,రోడ్డెక్కిన రైతు లోకం:

## ధాన్యం కొనుగోళ్లలో సర్కారు మొండివైఖరిపై పోరు

## ఐకేపీ సెంటర్లు తెరిచి 15 రోజులైనా కాంటా సున్నా

## ట్యాగులు లేక, మిల్లర్ల దోపిడీతో రైతుల కన్నీరు

**కోదాడ రూరల్ ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి :**

చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతకు అడుగడుగునా అవస్థలే ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు కేవలం నామమాత్రంగానే మిగిలిపోవడంతో, విసిగిపోయిన రైతన్నలు శనివారం రోడ్డెక్కారు. అఖిలపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో తమ్మర వద్ద కోదాడ–ఖమ్మం రహదారిపై రైతులు భారీ ధర్నా నిర్వహించారు. గంటల తరబడి రాస్తారోకో చేయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయి, ప్రయాణికులు ఎండలో ఇబ్బందులు పడ్డారు. అయినప్పటికీ, తమ గోడు వినేవారే లేరంటూ రైతులు నిరసనను కొనసాగించారు.?ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కనగాల నారాయణ, ఇతర నేతలు బొల్లు ప్రసాద్, దొడ్డ వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఐకేపీ సెంటర్లు తెరిచి 15 రోజులు కావస్తున్నా, రైతులు ధాన్యం కుప్పలతో కేంద్రాలకు వచ్చి 25 రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క క్వింటా ధాన్యాన్ని కూడా కాంటా వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ మిల్లుకు తరలించాలో తెలిపే 'ట్యాగులు' కూడా అధికారులు ఇప్పటివరకు కేటాయించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ధ్వజమెత్తారు.?కేంద్రాల్లోని అధికారులను అడిగితే కాంటా పెట్టే అధికారం మాకు లేదు, ఆఫ్‌లైన్‌లో అలాట్ చేశాం, మీరే నేరుగా మిల్లుల దగ్గరకు వెళ్లి అమ్ముకోండి అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానాలు ఇస్తున్నారని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం తెచ్చినా కొనుగోలు చేయకుండా రైతులను వేధిస్తున్నారని, ఇదే అదునుగా దళారులు, మిల్లర్లు కుమ్మక్కై తక్కువ ధరకు ధాన్యాన్ని అడ్డగోలుగా లాక్కుంటున్నారని ఆరోపించారు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ప్రభుత్వ ఉదాసీనతతో రైతులు నిలువునా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?వరి కోతలు కోసి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి చాలా రోజులు గడుస్తున్నా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ధాన్యం సేకరించకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఒకపక్క ప్రభుత్వం జాప్యం చేస్తుంటే, మరోపక్క కమిషన్



ఏజెంట్లు, దళారులు మరియు మిల్లర్లు రైతుల నుండి తక్కువ ధరకు అడ్డగోలుగా ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని వారు ఆరోపించారు.రాజ్యహింస నశించాలి రైతు రాజ్యం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున చేసిన నినాదాలు మిన్నంటాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు ప్రారంభించకపోతే, ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ నిరసనలో రైతులు కమతం రాజేశ్వరరావు, వీరేపల్లి కృష్ణమూర్తి, బొమ్మ కంటి వీరబాబు, బైరాబోయిన వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొని తమ గోసను వెళ్లగక్కారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





చివ్వెంల ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.శనివారం చివ్వెంల మండల పరిధిలోని గుంజలూరు,తిమ్మాపురం ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులకు మద్దతు ధర అందించాలన్నారు.మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.నేడు రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, మద్దతు ధర, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు,గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్, తిమ్మాపూరం సర్పంచ్ జానయ్య,ఉప సర్పంచ్ దొనకొండ పావని, మహేష్, ఏఈవో మానస,మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య,మాజీ నీటి సంఘం చైర్మన్ వీరబోయిన వీరయ్య యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న మధుకర్ రెడ్డి, శత్రు నాయక్, మాజీ ఎంపిటిసి లలిత్, వార్డ్ మెంబర్ కొప్పు సైదులు, మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య, అశోక్, పుల్లయ్య, ముత్తయ్య, వెంకన్న, సీసీ చందు నాయక్,ముత్తయ్య, ప్రభాకర్,శరత్, సెంటర్ నిర్వాహకులు,కవిత, మనేమ్మ,సంతోష,వీబీకే మహేశ్వరి,రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.సర్పంచ్ రామచంద్రారెడ్డి.



**నాగారం ఏప్రిల్ 11ప్రజా జ్యోతి.**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నాగారం సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగూరి అంజి యాదవ్,విబికే కడియం విజయ, చిప్పలపల్లి అంజయ్య, సోమేశ్,హమాలీ సంఘం సభ్యులు సంజీవ,నాగేష్, లింగరాజు,సంతోష్,నరేష్,రైతులు కృష్ణయ్య, కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులను సన్మానించిన సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని స్థానిక కృష్ణానగర్ కాలనీలో గల వైట్ హౌస్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు,నూతన కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ,సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అవసరమని,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని అందజేయాలని కోరారు.గతంలో ఒక పార్టీకో,ఒక ఇంటికో పరితమైన మీడియా సంస్థలు నేడు ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి వ్యక్తి జర్నలిస్టుగా కొనసాగుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిజం నేడు ప్రమాదంలో పడిందని అన్నారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలైన ఇండ్లు,హెల్త్ కార్డులు,ప్రమాద బీమా,గుర్తింపు కార్డులు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో గతంలో స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి శంకుస్థాపన చేసిన స్థలాన్ని పరిశీలించి, ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటుకు స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు మీద భవనాన్ని నిర్మించేందుకు కూడా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తో పాటు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు లింగాల సాయిబాబా,జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీరాముల కృష్ణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు,జిల్లా ఉపాధ్యక్షులు గూడపూరి ప్రభాకర్,దోసపాటి అజయ్ గౌడ్,చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్,సభ్యులు ఎల్.నాగరాజు,ఏ.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతి రావు పూలే

## సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాధి

## పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## అదనపు కలెక్టర్ కె.సీతారామా రావు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):**

సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే అని మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిక లక్ష్మాధి తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని యం.జి. రోడ్డు సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే.సీతారామా రావుతో కలిసి పాల్గొని,జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహనీయుడు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గొప్ప గౌరవమని తెలిపారు.సమానత్వ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారని ఉద్ఘోధించారు.ఆ కాలంలో కుల,మత భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు.మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి,ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు.ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు,పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు.అందుకే వారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నా మని అన్నారు.అదనపు కలెక్టర్ కే.సీతారామారావు మాట్లాడుతూ కుల వివక్ష లేకుండా సమాజం అభివృద్ధి చెందాలని,ప్రతి ఒక్కరూ విద్యను పొందాలని శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే బోధించిన సిద్ధాంతాలని తెలిపారు.ఆ కాలంలోనే మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి అపారమని గుర్తుచేశారు.పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి ఆశయాలను మరోసారి స్మరించుకొని, మంచి సమాజ నిర్మాణం కోసం వారు చూపిన మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు, ఏసిపి ప్రసన్న కుమార్, డిటిడిఓ శంకర్, డిఎంఓ నాగేశ్వర శర్మ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహులు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి కొల్లి లత, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పెరుమాళ్ళ అన్నపూర్ణ, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, వసంత సత్యనారాయణ పిలే, చల్లమల్ల నరసింహ, వై వెంకటేశ్వర్లు, చింతలపాటి చిన్న శ్రీరాములు తప్పెట్ల శ్రీరాములు తలమల హాసన్, నిద్ర సంపత్, పంచు కోముల వెంకటేశ్వర్లు, బంటు కృష్ణ, బెల్లంకొండ రామ్మూర్తి, శ్రీకాంత్, జీడి బిక్షం, బయోమల్లి కార్జున్ , కోట గోపి, యాతాకుల రాజయ్య, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు కట్టుబడి ఉండాలి: ఉట్కూరి వేమన్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి కేంద్రంలో భారత సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఆర్గనైజేషన్ సభ్యులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహం వద్ద పూలే



చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పూలే సమాజానికి చేసిన సేవలను, ముఖ్యంగా విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.వివిధ సంఘాల ప్రతినిధులు ఐక్యత చాటుతూ పాల్గొని, పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూలే చూపిన మార్గంలో నడుస్తూ విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావాలి. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమారెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య మాదిగ, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్లు శంకర్ గౌడ్, విజయ్, మున్నూరు కాపు సంగం నాయకులు కోట్ల జగదీష్, బూడిద మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఏ కులం అంబేద్కర్, ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ నాయకులు ఏకుల సురేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అందుగుల చెన్నకేశవులు తదితరులు, యువకులు, పాల్గొన్నారు.

# ప్రజల్లో డ్రగ్స్‌పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ -- పాల్గొన్న ఆత్మకూరు కెమిస్ట్ అసోసియేషన్

**ఆత్మకూరు, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**

భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా అవగాహన ర్యాలీలో ఆత్మకూరు మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తడక హరినాదం గుప్తా మాట్లాడుతూ,ప్రజల్లో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. సభలో ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోల్ అధికారి రవి కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ ఇచ్చిన సూచనలను గ్రామాల వరకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని చెప్పారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ప్రమాదాలను వివరించి ప్రజలను అప్రమత్తం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంగ శ్రీనివాస్, ఆర్తి,మహేష్ లక్ష్మణ్,కృష్ణమూర్తి, బాలాజీ, శ్రీశైలం,నవీన్,నరేందర్, వెంకటేష్,దత్త గురు ఏజెన్సీ ప్రతినిధులు,కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# టీవీఎస్ మోటార్ సైకిల్ అమ్మకాల్లో సూర్యాపేట టాప్

## షో రూమ్ లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించిన షోరూం నిర్వాహకులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):టీవీఎస్ మోటార్ సైకిల్ అమ్మకాల్లో తెలంగాణ రాష్ట్రంలో సూర్యాపేట లక్ష్మీ సాయి టీవీఎస్ షోరూం 2025-26 సంవత్సరములో మార్కెట్ షేర్ గైన్ లో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని లక్ష్మీ సాయి టీవీఎస్ షో రూమ్ లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో ప్రజల అభిరుచులకు అనుగుణంగా మోటార్ సైకిల్ లను అందించడంతోపాటు ఉత్తమమైన మైలేజ్ వాహనాలను లక్ష్మీ సాయి టీవీఎస్ షోరూం నిర్వాహకులు అందిస్తున్నారని అన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల్లో సైతం అత్యుత్తమమైన వాహనాలను టీవీఎస్ వారు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. మోటార్ సైకిల్ విక్రయాల్లో లక్ష్మి సాయి టీవీఎస్ షోరూం సూర్యాపేట ఆర్ టి ఏ లో 3.9% మార్కెట్ షేర్ గైన్ సాధించడం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు కర్నాటి నాగేశ్వరరావు, టెరిటరీ మేనేజర్ రవితేజ, సేల్స్ జిఎం శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్ష్యాది, కక్కిరేణి చంద్రశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, నాయకులు రాచకొండ శ్రీనివాస్, పడిదల రవి తదితరులు పాల్గొన్నారు.

